# మిత్రలాభం

## భమిడిపాటి వెంకటరావు

ఆ ఊళ్లో శేషగిరివ్యం శవరకూ ప్రతి ఒక్కరికీ ముగ్గురేసి శత్రువులచొప్పున ఉన్నారు, ఒక్క వరహాల శెట్టిగారికి తప్ప.

ఆ ఊరితో నాపరిచయం చాలా తక్కువనే చెప్పాలి. ఈ మధ్యను ఒంట్లో బాగులేక మా అన్నగారి ఉద్యోగాన్ని పురస్కరించుకొని ఆ ఊరు వెళ్లేను. గాలిమార్పుకోసం అని మా ఊర్లో నలుగురితోటీ చెప్పుకున్నా అసలు విషయాలు వేరే వున్నాయి.

అవి ఎన్నికల రోజులు. ఆంధ్రదేశంలోని అన్ని గ్రామాలలో లాగే మా గ్రామంలో కూడా ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. "కాంగ్రెస్‌కూ జై", "కామ్రేడ్‌కూ జై", "మరోపార్టీకి జై"; "బండికి జై", "బాణానికి జై", "లాటి పీటకూ జై" అని ఎక్కడ జూచినా ఎన్నికల నినాదాలే.

వీధివైపు వస్తే ఇటు కాంగ్రెసువారి హరికథ! పెరటివైపు వెళ్తే అటు ఆ వీధిలో కమ్యూనిస్టుల బుర్రకథ! బజారులో స్వతంత్ర అభ్యర్థి తోలుబొమ్మలాట! పార్కు దగ్గర ప్రజాపార్టీ వీధినాటకం! ఇది రాత్రి కార్యక్రమం. ఉదయం ఇంటింటికీ ప్రచారం. సాయంత్రం నాలుగుపార్టీల అభ్యర్థుల ఉపన్యాసాలు దైనందిన కార్యక్రమాలైపోయాయి. ఈ ప్రచారాలవల్ల ప్రజలలోని ఉత్తేజం పెల్లుబికింది. ఏ అరుగుమీద చూసినా, ఏ రచ్చబండమీద చూసినా, ఏ సెలూనుని చూసినా ఎన్నికల కబుర్లాడేవారితో కలకలలాడుతున్నాయి.

మాయింటిలో పదేళ్లలోపు మా తమ్ముడు, చెల్లెలు "కాంగ్రెస్‌కూ జై, కమ్యూనిస్టుకూ జై" అని నినాదాలు చేస్తూ, కీర్తించి, విమర్శించి, రాజీకుదరక రక్కుకున్నారు. రెండుపార్టీలు మంచివే అని నచ్చచెప్పి ఒకసారి 'కాంగ్రెస్‌కూ' మరోసారి 'కమ్యూనిస్టుకూ జై!' అని వారిద్దరినీ ఓదార్చేసరికి నాబుర్ర కాకెక్కింది.

ఆదినుంచీ నాకెన్నికలన్నా, రాజకీయాలన్నా తలనొప్పి. మా మిత్రులంతా రాజకీయాలు చర్చిస్తూంటే నేనేదో కథల పుస్తకమో, దినపత్రికో పట్టుకు చదువుకునేవాడిని.

దేశవాళీ ప్రజాస్వామ్యం పట్ల నాకు ఆసక్తి మృగ్యమవటానికి కారణం అర్హతలేనివారు, అసలు ప్రజాస్వామ్యాన్ని నిర్వచించలేనివారు పైకి ఎగబాకి పవిత్రమైన ప్రజాస్వామ్యాన్ని దుర్వినియోగం చేయడమే. డబ్బు, పలుకుబడి ఉన్న ఏ వ్యక్తి అయినా సరే విజ్ఞాన సంస్కారాలతో ప్రమేయం లేకుండా ఎన్నికలలో రాణించగలడు. ధనబలంలేని వ్యక్తి ఎంత చదువుకున్నవాడైనా సాహసించి దిగితే ధరావతు గల్లంతులాంటి పదాల్ని ఎదుర్కోవలసి వస్తుంది.

* * *

మా వూరిని క్విట్ చేయవలసిన అత్యవసర పరిస్థితులు యేర్పడ్డాయి. మా నియోజకవర్గంలో నాకు కావలసిన వ్యక్తులిద్దరు పోటీచేస్తున్నారు. వీరిద్దరితోనే కలిసి పోటీకి నిలచిన అభ్యర్థులసంఖ్య అయిదు. ఇంత కాలానికి మా నియోజకవర్గంలో ఇరుగుపొరుగులు నిలబడ్డారు. వారిద్దరిలో యెవరికో వోటగిరి తప్పనట్లున్నారు. సరేమిరా అని యిద్దరూ వొప్పుకోలేదు. కొందరి మనస్తత్వ రీత్యా అని నామిత్రులిద్దరి మధ్య అదివరకున్న రాగం నశించి ద్వేషం పెరిగింది. ఆ మిత్రులిద్దరూ కూడా సహాయం చెయ్యమని నన్నర్థించేరు. ఇద్దరూ కావలసినవాళ్లే. ఏ వొకరికి సహాయం చేసినా రెండోవానికి కోపం వస్తుంది. ఎవరికైనా నిజానికి నేను చేయగలిగింది వోటుసహాయం మాత్రమే. అదీ బొత్తిగా హీనం లెక్కగా ఒక్క డజను మిత్రులలో తప్పితే మా వూళ్ళోనే నాకు మరెవ్వరితోనూ పరిచయం లేదు. 'మీవోటు ఫలానా వారికివ్వండ'ని అభ్యర్థించదగ్గ పలుకుబడి లేదు. కనీసం మా యింట్లోనయినా నే చెప్పినమాటకి వోటు వేస్తారంటే నాకే నమ్మకం లేదు. నా పరిస్థితిని విప్పిచెప్పి నన్ను వదిలెయ్యమని యిద్దరినీ ప్రార్థించేను. వారిద్దరూ కూడా నా మాట నమ్మలేదు. ఇద్దరిలోనూ ఎవరితోనో ఒకరితో విధిగా వైరం తెచ్చుకోవలసిన పరిస్థితి యేర్పడింది.

ఈలోగా దైవవశాత్తూ నాకు జ్వరం వచ్చింది. ఈ జ్వరం ధర్మమా అని వారం రోజులవరకు ప్రజల మొగం చూడక్కర లేదు. అతర్వాతకథ ఆలోచించుకోవచ్చు.

రోజు తరువాత మిత్రులిద్దరూ నన్ను పిలవడానికి ఒకరితర్వాత వొకరువచ్చి నన్ను చూసి సానుభూతి చూపడానికి బదులు నిర్ఘాంతపోయారు. ఇద్దరూ కూడా నాజ్వరం తమకొచ్చినట్లు బాధపడ్డారు. నేను సమయానికి లేనిలోటు వారు ఏవిధంగానూ భర్తీచేయలేమన్నారు. ఇద్దరూ కూడా నాకు త్వరలో నే జ్వరంతగ్గి ఆరోగ్యం చేకూరేలాగ చేయమని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు. మరునాడు కూడా యిద్దరూ వచ్చేరు. జ్వరం కొంచెంతగ్గింది, నాకిష్టం లేకపోయినా. నీరసం చాలా జాస్తిగావుంది. వారితోపాటు చెరోగ్లూకోస్ డబ్బా, చెరో డజను బత్తాయి కాయలు తెచ్చేరు. వారిద్దరిలో యెవరైనా వొకరు బత్తాయికాయలకు బదులు ఏపిల్ పళ్లు తెస్తే బాగుండుననిపించింది.

"జ్వరం ఎలాగుందిభాయ్" అన్నారు.

"నిన్నటికన్నా మరోడిగ్రీ హెచ్చుగానే వుందని డాక్టరుగారు చెప్పేరు." ఆడవలసిన అబద్ధం ఆడేశాను

నా వంటిమీద చెయ్యి వేసి చూసుకున్నారు. ఇద్దరూ పెదిమలు విరుచుకున్నారు. వారి మొగాలు చూస్తే ఎంతటివాడైనా సానుభూతి చూపించక తప్పదు. కానీ నా పరిస్థితి అంతకన్నా దీనంగా వుంది తమకు ధైర్యం లోపించినా నన్ను ధైర్యంగా వుండమని చెప్పి మిత్రులిద్దరూ వెళ్ళిపోయారు. వైద్యశాస్త్రంలో జ్వరాన్ని పెంచే ఔషధం ఏదైనా వుందా? ఏ వైద్యుడైనా అడిగితే ఇస్తాడా? అని ఆలోచిస్తూ అటు తిరిగి పడుకున్నాను.

మర్నాడు నార్మల్‌కు వచ్చింది. ఇదివరకు జ్వరం నాకు చాలాసార్లు వచ్చింది. వచ్చినప్పుడల్లా ప్రియమిత్రునిలా ఒక పక్షం రోజులైనా నా ఆతిథ్యంలో వుండేది. నాకు మాత్రం అప్పుడది ఇష్టంలేని బంధువు. ఒకసారి పరీక్షలముందు వచ్చి చదువుకంతరాయం కల్గించింది. మరోసారి అసలు పరీక్షలకే పోకుండా చేసింది. కాని ఈసారి రెండు రోజులు మాత్రమే వుంది. రెండు రోజులు మాత్రమే వున్నా ఏదోవిధంగా దీన్ని ఉపయోగించుకుని ఈ ఎన్నికల రొంపి నుంచి బైటపడదామని వుంది.

"గాలి మార్పు అవసరమని డాక్టరుగారు చెప్పేరు" అన్నాను ఒక మిత్రునితో.

దొంగవు. నువ్వేం చదువుకున్నావో నాకు తెలుసు నన్నట్లనిపించింది.

మొత్తంమీద శెట్టిగారు ప్రమాదమైన మనిషిలాగే కన్పించేరు. కోపంవచ్చి ఉప్పూ, మిరపకాయలు అమ్మడం చదువుకుంటున్నానందామనిపించింది. కాని అనలేకపోయాను.

"సిగ్గుపడకండి. చదువుకంటే అనుభవం గొప్పదని మీ రొప్పుకుంటే, మీ చదువు గురించి మరో ప్రశ్న వెయ్యను. ఏమంటారు?"

మనస్ఫూర్తిగా కాకపోయినా ఈ వాదం ఇంతటితో తెముల్తుందిగదా అని ఒప్పుకున్నాను.

"భేష్! అది చదువుకున్న వాళ్ళనుంచి రాకల్సినమాట. నిజం ఒప్పుకున్నారు."

శెట్టిగారి దృష్టిలో నేను పైకి చెప్పిన మాట సబబైనదే కాని, మనసులోని మాట బేసబబైనదన్న మాట. నేనన్నమాటే నాకు ముఖ్యమో, నా మనసే ముఖ్యమైనదో తేల్చుకోవలసిన సమయం వచ్చింది. ఎన్నివిధాల చూసినా మనసే మాటకన్న ముఖ్యమైనదని తోచింది. అంటే నే నన్నమాట ఉపసంహరించుకోవాలన్న మాట. అందువల్ల శెట్టిగారితో తర్కం మరీ పెంచుకోవాలి. ఈ తర్కంలో పడితే శెట్టిగారు మనస్సుకూ, ఆత్మకూ ముడిపెడతారు. మనస్సు, ఆత్మ వేరువేరు శక్తులా? లేక రెండూ ఒకటేనా! వీటిని చర్చిస్తే తెగబారెడు కొండ వుంది. అవి పలకని భాగవతాలు!

"మరోసారి కలుసుకుంటా" నని శెట్టిగారితో చెప్పి ఇంటిముఖం పట్టేను.

* * * *

శెట్టిగారు ఒకనాడు నాతో తమ సహాయంలోని రహస్యం చెప్పేరు. ఏ అభ్యర్థి తన సహాయాన్ని అభ్యర్థిస్తే అతనికే తను సహాయం చేస్తామని చెప్పేరట. నలుగురు అభ్యర్థులు శెట్టిగారి సహాయాన్ని అభ్యర్థించేరట. కాబట్టి శెట్టిగారు నలుగురికీ సహాయంచేస్తామన్నారు.

"అదెలా?" అని అడిగేను నేను కుతూహలంతో.

"నిజానికి మన మెవరికైనా చేసే సహాయం ఏమీ ఉండదు. ఒకరికి అపకారం చెయ్యకపోవడమే మనం చేసే సహాయం. ఆ నలుగురితో ఏ ఒక్కరికి ప్రత్యేకించి ఉపకారం చేసినా మిగతా వారికి అపకారం చెయ్యడమే అవుతుంది. అప్పుడు మనకి ఒక మిత్రుడు, ముగ్గురు శత్రువులు తయారవుతారు. మిగతా ముగ్గురకు అపకారం చెయ్యకుండా వుండాలంటే మొదటివాడికి ఉపకారం చెయ్యకూడదు. అందువల్ల నలుగురి


# కుటుంబానికి అనుకూలమైన ప్యాకెట్‌లో నున్న

# 'అనాసిన్'

## కొనండి.




ప్రతి పర్యాయము 32 మాత్రల 'అనాసిన్' ప్యాకెట్ కొనుటవల్ల మీరు 4 అణాలను ఆదా చేసుకొనెదరు. ఈ ప్యాకెట్, ఎల్లప్పుడు చేతిలో సిద్ధంగా 'అనాసిన్'ను ఉంచుకొనగోరు కుటుంబముల కొరకు ప్రత్యేకంగా ఉద్దేశించబడినది. ఎందుకంటే ఇది బాధనుండి శీఘ్రవిముక్తికి 4 మందులను కలిగియున్నది.

1. క్వైనైన్: అతికళక్తి నిచ్చు ఔషధమని మరియు జ్వరనివారిణియని ప్రఖ్యాతి గాంచిన ఔషధసమ్మేళనం. జ్వరాన్ని తగ్గించడంలో పోలలేనిది.
2. కఫీన్: బలహీనానికి మరియు చిక్కిపోయినందుకు తగిన ఔషధమని విరివిగా వాడబడుచున్నది.
3. ఫినాసిన్: తీవ్రమైన బాధా నివారణి మరియు జ్వర నివారిణియని ఖ్యాతి చెందినది.
4. అసిటైల్ సాలిసిలిక్ ఆసిడ్: ఇది తలనొప్పి, మరియు అలాటి వివిధ బాధలను పోగొట్టుటకు ఉపయోగపడుచున్నది.

'అనాసిన్' లోని యీ నాలుగు మందులు, బాధ, తలనొప్పి, జలుబులు, పన్ను నొప్పి మరియు కండరాల నొప్పులనుండి శీఘ్రంగా సురక్షితమైన మరియు దూరియైన విముక్తిని కలిగించుటకు వరముల ముఖ్య స్థానములందు తీవ్రమైన మిశ్రమ చర్యను జరుపును.

'అనాసిన్' 2 మాత్రల ప్యాకెట్లలో కూడ దొరకును.

ఎల్లప్పుడును **అనాసిన్** బిళ్ళలే కావలెననికోరండి

A. 48

